మీనవోలు పాఠశాలను సందర్శించిన కలెక్టర్

విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న కలెక్టర్

ఎర్రుపాలెం, ఆగస్టు 21: మండలంలోని మీనవోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను బుధవారం కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సందర్శించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో మౌళిక సదుపాయాలు, విద్యాబోధన గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. చదువుతోనే సమాజంలో ఉన్నత స్థానం లభిస్తుందని, గొప్ప లక్ష్యం ఏర్పరుచుకొని ఏకాగ్రత, పట్టుదలతో లక్ష్య సాధన వైపు అడుగులు వేయాలని అన్నారు. అన్ని శాఖల అధికారులు ప్రతి బుధవారం ప్రభుత్వ పాఠశాలల్లో భోజనం చేసి, భోజనం నాణ్యత, పాఠశాల సమస్యలు, సౌకర్యాలపై నివేదిక సమర్పిస్తున్నట్లు తెలిపారు.

రైతు రుణమాఫీపై ఎమ్మెల్యే సమీక్ష

మాట్లాడుతున్న ఎమ్మెల్యే మట్టా రాగమయి

సత్తుపల్లిటౌన్, ఆగస్టు 21: పట్టణంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యే మట్టా రాగమయి సత్తుపల్లి, వేంసూరు, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ మండలాల తహసీల్దార్లు, అగ్రికల్చర్ అధికారులతో రైతురుణమాఫీ, ధరణిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రజల్లో రుణమాఫీపై ఉన్న అపోహలు తొలగించి రైతులకు సమాచారం అందించాలని తెలిపారు. అనంతరం నియోజకవర్గం తహసీల్దార్లతో భూసమస్యలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. దోమ ఆనంద్, వెంకటప్పారెడ్డి, కల్లూరు, భాగం నిరాజాప్రభాకర్, రాజీబోయిన కోటేశ్వరరావు, తహసీల్దార్లు, అగ్రికల్చర్ అధికారులు పాల్గొన్నారు.

వేమన శతకాన్ని ప్రచురించడం అభినందనీయం

విద్యార్థి దశలో మాతృభాష, నైతిక విలువల అభివృద్ధి చెందడానికి వేమన శతక పద్యాలు ఎంతగానో ఉపయోగపడుతాయని ఎమ్మెల్యే రాగమయి అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గార్లపాటి పాపాచలం, బోల్లెపల్లి సత్యనారాయణరాజు స్మారక ట్రస్టు ప్రచురించిన వేమన శతక పద్యాల పుస్తకాన్ని ఆమె ఆవిష్కరించారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **సత్తుపల్లి బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **పరిటాల కుమారి, W/o : మస్తాన్, వయస్సు** : 33 సం॥లు, **వృత్తి** : గృహిణి, **నివాసం** : ఇ.నెం. 5-83, వెంకటేశ్వర థియేటర్ రోడ్డు, సత్తుపల్లి, సత్తుపల్లి మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇప్పుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 5 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : జిల్లా రిజిస్ట్రారు మరియు జిల్లా పరిషత్ ఖమ్మం, సత్తుపల్లి సబ్ రిజిస్ట్రార్ వారి ఇలాఖా, సత్తుపల్లి మండల పరిషత్, గారిగూడెం పంచాయితీ, సిద్ధారం గ్రామ రెవిన్యూ రికార్డు దాఖలా గారిగూడెం గ్రామంలో వున్న ఖాళీ నివేశన స్థల సర్వే నెం. 39/40/1, 39/43 మింజుమలే ప్లాట్ నెం. 15 దాఖలా 241 చదరపు గజములకు, **డాక్యుమెంట్ నెం. 1848/2018** గల ఆస్తికి హద్దులు : **తూర్పు** : గడిపర్తి జగన్‌మోహన్‌రావు గారి స్థలము, ఆస్తి కొలత 40 అడుగులు, **పడమర** : 20 అడుగుల వెడల్పు గల రోడ్డు, ఆస్తి కొలత 40 అడుగులు, **ఉత్తరం** : ప్లాట్ నెం. 16 దాఖల స్థలము, ఆస్తి కొలత 54.6 అడుగులు, **దక్షిణం** : ప్లాట్ నెం. 14 దాఖలా స్థలము, ఆస్తి కొలత 54.అడుగులు.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **సత్తుపల్లి బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **వాగర్ల జీవన్ కుమార్, S/o : శ్రీనివాసరావు, వయస్సు** : 24 సం॥లు, **వృత్తి** : ప్రైవేటు ఉద్యోగం, **నివాసం** : పల్లెవాడ గ్రామం, వేంసూరు మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇప్పుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 5 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : జిల్లా రిజిస్ట్రార్ మరియు జిల్లా పరిషత్ ఖమ్మం, వేంసూరు మండల పరిషత్, సత్తుపల్లి సబ్ రిజిస్ట్రార్ వారి ఇలాకా పల్లెవాడ గ్రామ పంచాయితీ పల్లెవాడ గ్రామ రెవిన్యూ రికార్డు దాఖలా పల్లెవాడ గ్రామములో ఉన్న ఖాళీ నివేశన స్థలము సర్వే నెం. 52/అ/అ/2/1/1 మింజుమలే 484 చ॥గ॥లకు, **డాక్యుమెంట్ నెం. 1387/2024** గల నివేశన స్థలమునకు హద్దులు : **తూర్పు** : మద్దిరెడ్డి సత్యనారాయణరెడ్డి గారి నివేశన స్థలము - ఆస్తి కొలత 108.9 అడుగులు, **దక్షిణం** : గ్రామ పంచాయితీ రోడ్డు - ఆస్తి కొలత 40 అడుగులు, **పడమర** : మల్లెల్లి క్రిష్ణయ్య గారి నివేశన స్థలము - ఆస్తికొలత 108.9 అడుగులు, **ఉత్తరం** : గ్రామ పంచాయితీ రోడ్డు - ఆస్తి కొలత 40 అడుగులు.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

WANTED

★ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-325792-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఆయకట్టుకు పూర్తిస్థాయిలో నీరు అందిస్తాం

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

ఖమ్మం రూరల్ : మాట్లాడుతున్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

కూసుమంచి(నేలకొండపల్లి), ఆగస్టు 21: ఆయకట్టు చివరి భూములకు నీటిని అందిస్తామని, వ్యవసాయాన్ని లాభసాటిగా చేయాలన్నదే తమ లక్ష్యమని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మండల పరిధిలోని చెరువుమాదారం ఎత్తిపోతల నుంచి ఆయకట్టుకు బుధవారం మంత్రి పొంగులేటి ఎంపీ రాఘురాంరెడ్డితో కలిసి నీటిని విడుదల చేశారు. ఆయకట్టు పూర్తిస్థాయిలో నీటి పంపిణీపై ఇరిగేషన్ ఈఈ మంగలపుడి వెంకటేశ్వర్లుతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. కార్పొరేషన్ చైర్మన్లు రాయల నాగేశ్వరరావు, మువ్వా విజయ్‌బాబు, లిఫ్ట్ చైర్మన్ ఎలగ భూషయ్య, నాయకులు మద్దినేని బేబి స్వర్ణకుమారి, తుళ్లూరి బ్రమ్మయ్య, శాఖమూరి రమేశ్, వెన్నెపూసల సీతారాములు, కొర్లకుంట నాగేశ్వరరావు, అచ్చయ్య, ఆర్డీవో గణేశ్, ఏసీపీ తిరుపతి రెడ్డి, సీఐ సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు భరోసా సీఎం సహాయ నిధి

కూసుమంచి, ఆగస్టు 21: పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి భరోసా కల్పిస్తున్నదని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. కూసుమంచిలోని క్యాంపు కార్యాలయంలో బుధవారం మండలానికి చెందిన పలువురు లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. తుళ్లూరి బ్రహ్మయ్య, జూకూరి గోపాల్‌రావు, జొన్నలగడ్డ రవికుమార్, రామసహాయం వెంకటరెడ్డి, సుధాకర్ రెడ్డి, ముత్తయ్య, జీవన్‌రెడ్డి పాల్గొన్నారు.

యువతకు అండగా సర్కార్

ఖమ్మం రూరల్, ఆగస్టు 21: యువతకు అండగా ప్రభుత్వం ఉన్నదని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని రామ్‌లీల ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన శ్రీనన్న ఉచిత కోచింగ్ క్యాంపును ఎంపీ రఘురాంరెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఇక్కడ శిక్షణ తీసుకున్న నిరుద్యోగులు ఉన్నత స్థానాలకు చేరుకొని మరికొంతమందికి ఆసరా కావాలని ఆయన ఆకాంక్షించారు.

నేడు 'మంచుకొండ'లో రైతు ధర్నా

ఖమ్మం, ఆగస్టు 21: రాష్ట్రంలోని రైతులందరికీ ఎలాంటి ఆంక్షలూ లేకుండా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ రఘునాథపాలెం మండలంలోని మంచుకొండ సెంటర్‌లో గురువారం రైతు ధర్నాను నిర్వహించనున్నట్లు బీఆర్‌ఎస్ ఖమ్మం నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతు రుణమాఫీలో కాంగ్రెస్ మోసాన్ని ఎండగట్టేందుకు బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపులో భాగంగా గురువారం నిరసన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు చెప్పారు. మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ కూడా పాల్గొననున్న ఈ ధర్నా ప్రదేశం వద్ద నియోజకవర్గంలోని రైతులందరూ ఉదయం 9 గంటలలోగా చేరుకోవాలని కోరారు. ముందుగా ఖమ్మం నగర పార్టీ నేతలు, కార్యకర్తలు ఎన్టీఆర్ సర్కిల్లో ఉన్న తెలంగాణ తల్లి విగ్రహం వద్దకు రావాలన్నారు. అక్కడ తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేసిన అనంతరం ర్యాలీగా మంచుకొండకు చేరుకోవాలని కోరారు.

షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి

కూసుమంచి : తహసీల్దార్‌కు వినతి ఇస్తున్న నాయకులు

మధిర, ఆగస్టు 21: కాంగ్రెస్ ప్రభుత్వం రైతులందరికీ రుణమాఫీ వర్తింప చేయాలని సీపీఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు పొన్నం వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. బుధవారం బోడేపూడి భవనంలో నియోజకవర్గ జోన్ కన్వీనర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. వాసిరెడ్డి వరప్రసాద్, మడుపల్లి గోపాలరావు, శీలం నరసింహారావు, దివ్వెల వీరయ్య, బట్ట పురుషోత్తం, మండవ ఫణీంద్ర కుమారి, సైదులు పాల్గొన్నారు.

తిరుమలాయపాలెం, ఆగస్టు 21: ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం రైతులు తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఆందోళన నిర్వహించారు. అనంతరం మండల వ్యవసాయ కార్యాలయంలో ఏవో నారెడ్డి సీతారామరెడ్డికి, బ్యాంక్ మేనేజర్ అన్వేష్‌కు వినతిపత్రం సమర్పించారు.

కూసుమంచి, ఆగస్టు 21: ఎలాంటి షరతులు లేకుండా రైతులందరికీ రుణమాఫీ చేయాలని సీపీఎం డివిజన్ నాయకులు బండి రమేశ్ అన్నారు. మండల కేంద్రంలో రుణమాఫీ చేయాలని కోరుతూ పార్టీ కార్యాలయం నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.

చింతకాని, ఆగస్టు 21 : షరతులు లేకుండా రుణమాఫీ అమలు చేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు కొండా గోపీ అన్నారు. మండల పరిధిలో నాగులవంచ గ్రామంలోని ప్రధాన రహదారిపై బీజేపీ ఆధ్వర్యంలో రుణమాఫీ చేయాలంటూ రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. కుందం అనంతరెడ్డి, అనగాని రామారావు, గోదా మంగయ్య, నాయకులు పాల్గొన్నారు.

సత్తుపల్లిటౌన్, ఆగస్టు 21 : ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులందరికీ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు గురువారం నియోజకవర్గ కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అధ్యక్షతన సత్తుపల్లి టౌన్, సత్తుపల్లి, వేంసూరు, కల్లూరు, పెనుబల్లి మండలాల కమిటీలు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని బీఆర్‌ఎస్ నాయకులు తెలిపారు. కార్యక్రమంలో సత్తుపల్లి, వేంసూరు, పెనుబల్లి, కల్లూరు మండలాల ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, గ్రామశాఖ అధ్యక్షులు, పీఏసీఎస్ డైరెక్టర్లు, సత్తుపల్లి పట్టణ పార్టీ ప్రతినిధులు, కౌన్సిలర్లు, యువజన విభాగం నాయకులు, సోషల్ మీడియా వారియర్స్, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

వైద్య శిబిరాలు నిర్వహించాలి

చింతకాని, ఆగస్టు 21 : జ్వరపీడితులు కలిగిన ప్రతి గ్రామంలో వైద్యశిబిరాలు నిర్వహించాలని ఎంపీడీవో రేబెల్లి రామయ్య అన్నారు. మండల పరిధిలో కోమట్లగూడెంలో చింతకాని పీహెచ్‌సీ ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంప్‌ను ఆయన పరిశీలించి వైద్యసిబ్బందికి పలు సూచనలిచ్చారు. మండల వైద్యాధికారి డాక్టర్ మహ్మద్ అల్తాఫ్ ఆధ్వర్యంలో నేరడ పల్లె దవాఖాన సిబ్బంది గ్రామస్తులను పరీక్షించి మందులు అందజేశారు. కార్యక్రమంలో కార్యదర్శి సంగెపు రాధాకృష్ణ, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా నిరసన

మధిర : ధర్నా చేస్తున్న మాలమహానాడు నాయకులు

మధిర, ఆగస్టు 21: ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాల మహానాడు ఆధ్వర్యంలో చేపట్టిన భారత్‌బంద్‌లో భాగంగా బుధవారం మధిర వైఎస్‌ఆర్ చౌరాస్తా వద్ద మాలమహానాడు నాయకులు రాస్తారోకో నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. మాలమహానాడు నాయకులు వేల్పుల శివ, నీలం రమేష్, బల్లి విజయకుమార్ మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ విషయంలో సుప్రీంకోర్టు పునర్ పరిశీలన చేయాలని కోరారు.

సత్తుపల్లిటౌన్, ఆగస్టు 21 : మాలల ఆత్మాభిమానాన్ని కాపాడుతూ, మాలలు కోల్పోతున్న హక్కులను కాపాడేందుకు జాతీయ నాయకులు, జేఏసీ ఆధ్వర్యంలో పోరాటం చేస్తున్నారని జాతీయ నాయకులు మేకతోటి కాంతయ్య అన్నారు. బుధవారం మాలమహానాడు ఆధ్వర్యంలో సత్తుపల్లి నియోజకవర్గంలో విద్యావ్యవస్థలతోపాటు, వ్యాపార వాణిజ్య సంస్థలను బంద్ చేశారు. రిపెడ సుదర్శనం, సుఖభోగి రాము, బల్లెం చిరంజీవి, సీ.హెచ్.ప్రభాకర్, జంగం కిరణ్, వేము మోహన్‌రావు, దానయ్య, కామా శ్యాంసన్, వసంత్, శంకర్, రాజ్‌కుమార్, వెంకటరత్నం, నాగేంద్రబాబు, పిల్లి సురేష్, డీ.పీ.రావు పాల్గొన్నారు.

ఖమ్మం సిటీ, ఆగస్టు 21: ఎస్సీ వర్గీకరణ తీర్పుకు వ్యతిరేకంగా బుధవారం జరిగిన భారత్ బంద్ విజయవంతమైంది. సుప్రీంకోర్టు తీర్పును పునర్ పరిశీలించాలని డిమాండ్ చేస్తూ బంద్‌కు పిలుపునిచ్చినట్లు మాలమహానాడు నాయకులు పేర్కొన్నారు. ఈ మేరకు నగరంలోని సంఘం ఆధ్వర్యంలో ఖమ్మంలో బంద్ పాటించారు.

ముదిగొండ, ఆగస్టు 21: ఎస్సీ వర్గీకరణపై రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకురావాలని టీ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కొత్తపల్లి నర్సింహ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో బుధవారం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం వెంటనే స్పందించాలని, లేకపోతే సంఘం

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

బోనకల్లు, ఆగస్టు 21: మండలంలోని ముష్టికుంట్ల, కలకోట, మోటమర్రి గ్రామాల్లో ప్రత్యేక వైద్యశిబిరాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బోనకల్లు వైద్యాధికారి స్రవంతి మాట్లాడుతూ.. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఎంఎల్‌హెచ్‌పీ సిద్ధు, కలకోట, మోటమర్రి, ముష్టికుంట్ల, ఏఎన్‌ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

ప్రమోషన్లు పొందిన అధికారులకు అభినందన

పోలీసు అధికారులను అభినందిస్తున్న సీపీ సునీల్‌దత్

మామిళ్లగూడెం, ఆగస్టు 21: ఖమ్మం పోలీస్ కమిషనరేట్‌లోని వివిధ పోలీస్ స్టేషన్లలో పనిచేస్తూ ప్రమోషన్లు పొందిన అధికారులను సీపీ సునీల్‌దత్ బుధవారం తన కార్యాలయంలో అభినందించారు. వారికి పుష్పగుచ్ఛాలు అందించి విషెస్ చెప్పారు. ఏఎస్‌ఐలుగా పనిచేస్తూ ఎస్‌ఐగా ఉద్యోగోన్నతి పొందిన వారిలో వీ.చంద్రశేఖర్‌రావు, బీ.పుల్లారావు, బీ.నాగేంద్రరావు, హెడ్ కానిస్టేబుళ్లుగా పనిచేస్తూ ఏఎస్‌ఐలుగా ఉద్యోగోన్నతి పొందిన వారిలో బీ.బస్వనారాయణ, టీ.సూర్యచంద్రరావు ఉన్నారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. విధి నిర్వహణలో మరింత సమర్థంగా పనిచేయాలని ఆకాంక్షించారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఖమ్మం బ్రాంచ్-1** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **పొకలపాటి రాంబాబు, S/o : రామదాసు, వయస్సు** : 34 సం॥లు, **వృత్తి** : వ్యాపారం, **నివాసం** : ఇ.నెం.. 8-5-99, జమ్మిబండ, ఆదిత్య థియేటర్ ఎదురుగా, ఖమ్మం నగరం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇప్పుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 3 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : ఖమ్మం రిజిస్ట్రేషన్ జిల్లా మరియు సబ్ జిల్లా ఖమ్మం జిల్లా ప్రజా పరిషత్, ఖమ్మం అర్బన్ మండలము, ఖమ్మం నగర మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ధంసలాపురం సర్వే నెం. 209/అ మింజుమలే, ఖాళీ స్థలము, ప్లాటు నెం. 56, మొత్తం విస్తీర్ణం. 256-00 చ॥గ॥లు = 210-04 చ॥మీ॥ (Near by Old H.No. 1-16, H.No. 20-12-145, 21-12-138), **డాక్యుమెంట్ నెం. 4071/2021** గల స్థిరాస్తికి హద్దులు : **తూర్పు** : ఇతరుల ఖాళీ స్థలము, **పడమర** : 30'-0'' వెడల్పు గల రోడ్డు, **ఉత్తరం** : ప్లాటు నెం.57, **దక్షిణం** : సరస్వతి గారి ప్లాటు నెం.55.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

మువ్వా పద్మావతికి ప్రముఖుల నివాళి


నివాళి అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే సండ్ర

ఖమ్మం ఎడ్యుకేషన్, ఆగస్టు 21: ప్రముఖ కవి, విద్యావేత్త, మువ్వా శ్రీనివాసరావు మాతృమూర్తి పద్మావతి ఇటీవల మృతిచెందగా బుధవారం నగరంలోని హరిత గార్డెన్స్‌లో సంస్మరణ సభ నిర్వహించారు. మువ్వా పద్మావతి చిత్రపటానికి పలువురు పూలమాల వేసి నివాళి అర్పించారు. మాజీ ఎమ్మెల్యే సండ్ర, మంత్రులు తుమ్మల, పొంగులేటి, ఎంపీ రఘురాంరెడ్డి, తమ్మినేని వీరభద్రం, రాయల నాగేశ్వరరావు, మువ్వా విజయ్‌బాబు, ఎమ్మెల్యే కూనంనేని, ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న, మేయర్ నీరజ, నాయకులు బాలసాని, పోట్ల నాగేశ్వరరావు, బ్రహ్మయ్య, చింతనిప్పు కృష్ణచైతన్య, పోతినేని సుదర్శన్, నున్నా నాగేశ్వరరావు, భాగం హేమంతరావు, పోటు రంగారావు తదితరులు పాల్గొన్నారు.

కవల యువకుల కుటుంబానికి పరామర్శ

బాధిత కుటుంబాన్ని ఓదార్చుతున్న మంత్రి

కూసుమంచి, ఆగస్టు 21: కూసుమంచి మండలం పెరికసింగారానికి చెందిన అత్తునూరి నర్సింహారావు కుమారులు మహేశ్, నవీన్ (కవలలు) మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన విషయం విదితమే. వీరి మృతదేహాలు ఖమ్మం ప్రభుత్వాసుపత్రి మార్చురీలో ఉండడంతో వాటిని చూసేందుకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎంపీ రఘురాంరెడ్డి బుధవారం ఆసుపత్రికి వెళ్లారు. అక్కడ ఆ యువకుల కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ఆర్థిక సాయం అందజేశారు. అయితే మార్చురీ వద్ద మృతదేహాలను పరిశీలిస్తున్న క్రమంలో ఆ మార్చురీలో సరైన సౌకర్యాలు లేకపోవడాన్ని మంత్రి పొంగులేటి గమనించారు. ప్రభుత్వాసుపత్రి సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సరైన సదుపాయాల కల్పన కోసం ఎంపీ రఘురాంరెడ్డి నిధుల నుంచి రూ.10 లక్షలను మంజూరు చేస్తామని అన్నారు. మాజీ ఎంపీపీ జూకూరి గోపాల్‌రావు, చాట్ల పరశురాం తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం డీఏవోగా పుల్లయ్య

ఖమ్మం జిల్లా రైతు శిక్షణ కేంద్రం డీడీగా అభిమన్యుడు

ఖమ్మం వ్యవసాయం, ఆగస్టు 21: జిల్లా వ్యవసాయ శాఖ అధికారి (డీఏవో)గా డీ.పులయ్య నియమిస్తూ రాష్ట్ర వ్యవసాయ శాఖ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. సాధారణ బదిలీల్లో భాగంగా ప్రస్తుతం ఖమ్మం జిల్లా వ్యవసాయ శాఖ అధికారిగా విధులు నిర్వహిస్తున్న విజయనిర్మల మహబూబాబాద్ జిల్లాకు బదిలీ అయ్యారు. ఆదిలాబాద్ జిల్లా డీఏవో కార్యాలయంలో టెక్నికల్ ఏడీఏగా, ఇన్‌చార్జి డీఏవోగా విధులు నిర్వహిస్తున్న పుల్లయ్యను ఖమ్మం డీఏవో కార్యాలయ టెక్నికల్ ఏడీఏగా, జిల్లా వ్యవసాయ శాఖ అధికారిగా కొనసాగించనున్నారు. అదే విధంగా ప్రస్తుతం మహబూబాబాద్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారిగా విధులు నిర్వహిస్తున్న అభిమన్యుడిని ఖమ్మం జిల్లా రైతు శిక్షణ కేంద్రం ఉప సంచాలకుడిగా నియమించారు. దాదాపు దశాబ్దకాలంగా రైతు శిక్షణ కేంద్రం ఉప సంచాలకురాలిగా, జిల్లా వ్యవసాయ శాఖ అధికారిగా విధులు నిర్వహించిన విజయనిర్మల.. జిల్లాలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు.

స్వాహా సొమ్ములో రూ.50 లక్షలు రికవరీ

మరో 15 రోజుల్లో మిగతా మొత్తం చెల్లించేలా అంగీకార పత్రం

'విద్యాశాఖలో ఒప్పంద ఉద్యోగి చేతివాటం' ఘటనలో మలుపు

ఖమ్మం ఎడ్యుకేషన్, ఆగస్టు 21: ఓ సాధారణ ఒప్పంద ఉద్యోగి తన చేతివాటం ప్రదర్శించి రూ.కోట్లు స్వాహా చేసిన ఘటన విద్యాశాఖతోపాటు జిల్లా యంత్రాంగాన్నీ ఉలిక్కిపడేలా చేసింది. నేరుగా కలెక్టరే రంగంలోకి దిగి ఏసీపీతో చర్చించి త్రీటౌన్‌లో కేసు నమోదు చేయించారు. ఇదంతా జరిగింది ఈ ఏడాది జూలై 7న. ఈ కేసులో బ్యాంకు అధికారులతోపాటు ఒప్పంద ఉద్యోగి అయిన రామకృష్ణ, కార్యాలయంలోని ఎఫ్ఏవో, ఇతర సిబ్బందిని విచారించారు. సుమారు 45 రోజుల తర్వాత ఎట్టకేలకు స్వాహా చేసిన సొమ్ములో రూ.50 లక్షలను రికవరీ చేశారు.

రెండోవిడతలో మొత్తం చెల్లించేలా..

సినిమాని మించిన ట్విస్టులు ఈ కేసులో వెలుగు చూస్తున్నాయి. తొలుత సింగరేణి స్కూలుకు సంబంధించిన స్వాహా అంశాన్ని మాత్రమే అధికారికంగా గుర్తించారు. తర్వాత ఇతర పాఠశాలల్లో ఇదే తరహాలో జరిగిందని తేల్చారు. మొత్తంగా రూ.1.82 కోట్లుగా ఈ స్వాహా పర్వం ఉందని ఉన్నతాధికారులకు నివేదించారు. ఇప్పుడు తాజాగా అది రూ.1.94 కోట్లకు చేరినట్లు తెలుస్తోంది. ఒప్పంద ఉద్యోగి అయిన స్వాహా చేసిన వ్యక్తి రూ.50 లక్షల నగదును ఖమ్మం త్రీటౌన్ పోలీసు స్టేషన్‌లో పోలీసుల సమక్షంలో డీఈవో సోమశేఖరశర్మకు బుధవారం చెల్లించారు. మిగిలిన నగదును సెప్టెంబర్ మొదటి వారంలో చెల్లించేలా అంగీకారపత్రం రాసి ఇచ్చారు. రికవరీ చేసిన నగదును పోలీసు ఉన్నతాధికారుల మార్గదర్శకాల ప్రకారం విద్యాశాఖకు జమ చేయాల్సి ఉంది. దీని వివరాలను విద్యాశాఖ ఉన్నతాధికారులకు డీఈవో నివేదించారు.

పెద్దాసుపత్రిని సందర్శించిన అసిస్టెంట్ కలెక్టర్

సమీక్ష నిర్వహిస్తున్న అసిస్టెంట్ కలెక్టర్

ఖమ్మం సిటీ, ఆగస్టు 21: జిల్లా సార్వజనీన ఆసుపత్రి పరిధిలోని తెలంగాణ డయాగ్నస్టిక్ హబ్‌ను బుధవారం అసిస్టెంట్ కలెక్టర్ మ్రినాల్ శ్రీవాస్తవ ఆగస్త్యా సందర్శించారు. వైద్య పరీక్షలు, అందిస్తున్న ఫలితాలపై ఆయన ఆరా తీశారు. అనంతరం మాతాశిశు సంరక్షణ కేంద్రానికి వెళ్లి ప్రసూతి, చిన్న పిల్లల వార్డులను పరిశీలించారు. చివరగా మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజేశ్వరరావు, సూపరింటెండెంట్ డాక్టర్ ఎల్ కిరణ్‌కుమార్‌తో కలిసి సమావేశం నిర్వహించారు. ఎంసీహెచ్ ఇన్‌చార్జి డాక్టర్ బాబు రత్నాకర్, హెచ్‌వోడీలు పాల్గొన్నారు.

గ్రేట్ విజన్ క్లబ్ ఆధ్వర్యంలో ఆర్థికసాయం

వైరాటౌన్, ఆగస్టు 21 : గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు లయన్ తోటకూర శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ కాలనీకి చెందిన తిరుపతిరావుకు కుటుంబ ఖర్చుల నిమిత్తం రూ.5వేలు సాయం అందించారు.

రైతు ధర్నాను జయప్రదం చేయండి

వైరాటౌన్, ఆగస్టు 21: బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుతో ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులందరికీ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో గురువారం ఉదయం 10గంటలకు తహసీల్దార్ కార్యాలయం ఎదురుగా రైతులకు మద్దతుగా ధర్నా ఉంటుందని బీఆర్‌ఎస్ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు పేర్కొన్నారు.

కొణిజర్ల, ఆగస్టు 21: కొణిజర్ల తహసీల్దార్ కార్యాలయం, మండల వ్యవసాయ అధికారి కార్యాలయం ఎదుట గురువారం బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించనున్నట్లు బీఆర్‌ఎస్ మండల కమిటీ బుధవారం ఒక ప్రకటనలో తెలిపింది.

దోమల పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలి

చింతకాని, ఆగస్టు 21 : సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీవో రెబెల్లి రామయ్య పేర్కొన్నారు. మండల పరిధిలో కోమట్లగూడెం, నేరడ తదితర గ్రామాల్లో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను బుధవారం ఆయన పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు.

పాల శీతలీకరణ కేంద్రం ఏర్పాటుకు స్థల పరిశీలన

బోనకల్లు, ఆగస్టు 21: మండలంలోని రావినూతల గ్రామంలో పాల శీతలీకరణ కేంద్రం ఏర్పాటు కోసం బుధవారం రెవెన్యూ అధికారులు స్థలాన్ని పరిశీలించారు. బోనకల్లులో ఇందిరమ్మ డైరీకి అనుసంధానంగా పాల శీతలీకరణ కేంద్రం నిర్మాణం కోసం రావినూతలలో ఎకరం భూమిని గుర్తించారు. వివరాలను కలెక్టర్‌కు నివేదిక రూపంలో పంపనున్నట్లు తహసీల్దార్ అనిశెట్టి పున్నంచందర్ తెలిపారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన

సత్తుపల్లి, ఆగస్టు 21: పట్టణంలోని ఎన్టీఆర్‌నగర్ ప్రాథమిక పాఠశాలను ఎంఈవో చలంచర్ల వెంకటేశ్వరరావు బుధవారం పరిశీలించారు. పాఠశాలలోని విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. పిల్లలకు అందిస్తున్న భోజనం నాణ్యత పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. హెచ్‌ఎం సుధాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు లాల్ అహ్మద్, శేషుకుమార్, నరసింహారావు, వెంకటేశ్, వీరాస్వామి పాల్గొన్నారు.

హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లుకు సన్మానం

వైరాటౌన్, ఆగస్టు 21: వైరా ఏసీపీ కార్యాలయంలో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న బండి వెంకటేశ్వర్లు హెడ్‌కానిస్టేబుల్‌గా ఉద్యోగన్నతి పొందారు. ఈ సందర్భంగా ఏసీపీ రెహమాన్ వెంకటేశ్వర్లుని సన్మానించారు.

విద్యార్థులకు బూట్లు, షూ వితరణ

ఖమ్మం రూరల్, ఆగస్టు 21: మండలంలోని చింతపల్లి గ్రామ ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులకు బూట్లు, షూ వితరణగా అందజేశారు. పాఠశాల పూర్వ విద్యార్థి పగిళ్ల విజయ్‌కుమార్ వాళ్ల తాతయ్య పగిళ్ల బసవయ్య జ్ఞాపకార్థం విద్యార్థులకు తన సొంత ఖర్చులతో బూట్లు, షూ వితరణగా అందజేశారు. హెచ్‌ఎం ఉర్లుగొండ మహేష్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, బారతి, రాధ పాల్గొన్నారు.

విద్యార్థులకు విద్యాసామగ్రి వితరణ

కొణిజర్ల, ఆగస్టు 21: మండలంలోని పల్లిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సువిధ ఇంటర్నేషనల్ ఫౌండేషన్, యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా సంస్థ తరపున రూ.40 వేలు విలువైన బ్యాగులు, వాటర్‌బాటిల్స్, టై, బెల్ట్‌లను బుధవారం అందించారు. ట్రస్టు నిర్వాహకులు అమరనేని మన్మధరావు, లాయర్ వీ.రవికుమార్, రిటైర్డు ప్రిన్సిపాల్ వీ.వెంకటేశ్వర్లు, ఎంవీఎల్.సునీత, ఎస్.డీ.గుల్జార్‌బేగం, కుతుంబాక భార్గవి పాల్గొన్నారు.

ఆయుర్వేద వైద్యశిబిరం

కొణిజర్ల, ఆగస్టు 21: కొణిజర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల వైద్యులు తన్నీరు రాంప్రసాద్ ఆధ్వర్యంలో బుధవారం వైద్యశిబిరాన్ని నిర్వహించారు. 120 మంది వృద్ధులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఆయుర్వేదిక్ మందులను అందజేశారు.

రాష్ట్రస్థాయి పోటీలకు గురుకుల విద్యార్థులు

రఘునాథపాలెం, ఆగస్టు 21: రాష్ట్రస్థాయిలో జరిగే బాస్కెట్‌బాల్ పోటీలకు మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతీభాపూలే గురుకుల పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. ఆగస్టు 25,26తేదీల్లో జరిగే పోటీలకు వీరు హాజరుకానున్నట్లు పీఈటీ కృష్ణ తెలిపారు. విద్యార్థులను హెచ్‌ఎం సంజీవరావు అభినందించారు.

కూసుమంచి, వైరా ఏడీఏగా సరిత, కరుణశ్రీ

కూసుమంచి/వైరాటౌన్, ఆగస్టు 21: కూసుమంచి వ్యవసాయశాఖ ఏడీఏగా సరిత బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న విజయ్‌చంద్ర మధిరకు బదిలీ అయ్యారు. వైరా వ్యవసాయ సహాయ సంచాలకులుగా ఇన్‌చార్జ్ బాధ్యతలు నిర్వహించిన టి.కరుణశ్రీకి పూర్తిస్థాయి బాధ్యతలు అప్పగించారు.

వ్యక్తి అదృశ్యంపై కేసు నమోదు

చింతకాని, ఆగస్టు 21: వ్యక్తి అదృశ్యంపై బుధవారం పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. చింతకాని ఎస్సై షేక్ నాగుల్‌మీరా తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని పాతర్లపాడు గ్రామానికి చెందిన పూనాటి శ్రీనివాసరావు జూలై 22 నుంచి ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి ఇంటికి చేరుకోలేదు. దీంతో శ్రీనివాసరావు సోదరి సరస్వతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

నలుగురిపై కేసు నమోదు

చింతకాని, ఆగస్టు 21: మండల పరిధిలోని వందనం గ్రామానికి చెందిన కాటంరాజు, రామారావు, హరీష్, రమేష్‌పై పోలీస్‌స్టేషన్‌లో బుధవారం కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జాట్ల ప్రసాద్ 2012లో కొంత భూమిని వందనం గ్రామ రెవెన్యూలో కొనుగోలు చేశాడు. కొన్నేళ్ళ నుంచి నలుగురు వ్యక్తులు తన పొలానికి వెళ్లనివ్వకపోవడంతో ప్రసాద్ పోలీసులను ఆశ్రయించాడు. దీంతో ఎస్సై షేక్ నాగుల్‌మీరా నలుగురిపై కేసు నమోదు చేశారు.

కట్టలేరులో పడి వ్యక్తి గల్లంతు

ఎర్రుపాలెం, ఆగస్టు 21: ప్రమాదవశాత్తు కట్టలేరు నీటి ప్రవాహంలో పడి వ్యక్తి గల్లంతైన ఘటన బుధవారం మండలంలోని ఇనగాలి గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన శీలం శ్రీనివాసరెడ్డి(50) గేదెలను మేపేందుకు వెళ్లి ప్రమాదవశాత్తు కట్టలేరు నీటి ప్రవాహంలో పడి గల్లంతయ్యాడు. మృతదేహం దొరకలేదని స్థానికులు తెలిపారు.

రేషన్ బియ్యం పట్టివేత

తిరుమలాయపాలెం, ఆగస్టు 21: మండలంలోని పిండిప్రోలు నుంచి ఆంధ్రాకు తరలిస్తున్న 90 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని తిరుమలాయపాలెం పోలీసులు బుధవారం పట్టుకున్నారు. పోలీసుల కథనం మేరకు.. పిండిప్రోలులో ఐవోబీ బ్యాంకు పక్కన వెంచర్లో రెండు డీసీఎం వ్యాన్లో లోడ్ చేసి ఆంధ్రప్రదేశ్‌కు తరలించేందుకు సిద్ధంగా ఉన్న 90 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పక్కా సమాచారం మేరకు ఎస్ఐ.జగదీష్ సిబ్బందితో వెళ్లి దాడిచేసి పట్టుకున్నారు. వాహనాలను స్వాదీనం చేసుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించి పిండిప్రోలుకు చెందిన మడికంటి రాము, కాకినాడకు చెందిన కోటేపల్లి మణికంట, వీరితోపాటు ఖమ్మం కాల్వొడ్డుకు చెందిన నేరల్ల గిరి, బియ్యం వ్యాపారి శ్రీనివాసరెడ్డిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై జగదీష్ తెలిపారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ

నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073

నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616